కేంద్రీకృత వంటశాలల నిర్ణయాన్ని రద్దు చేయాలి

ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేయాలి

రూ. పదివేల వేతనం ఇవ్వాల్సిందే..26న మహాధర్నాకు కదిలి రండి!

పోస్టర్ అవిష్కరణలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ రమ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేంద్రీకృత పంటశాలల నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ రమ డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రమంగా మధ్యాహ్న భోజన పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు చేస్తున్నాయనీ, అందులో భాగంగానే కార్మికులకు తగిన వేతనం ఇవ్వకపోవడమని విమర్శించారు. పైగా స్వచ్ఛంద సంస్థలకు అప్పగించటం, కేంద్రీకృత పంటశాలల నిర్ణయం తదితర అంశాలు ఆ పథకాన్ని నీరుగార్చటమేనని తెలిపారు. ప్రభుత్వాల కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 26న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మహాధర్నా కు కార్మికులంతా కదిలి రావాలని పిలుపునిచ్చారు. గురువారం హైదరాబాద్‌లోని సీఐటీయూ రాష్ట్ర కార్యాలయంలో చలో హైదరాబాద్ కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. రాష్ట్రంలో 54,204 మంది మధ్యాహ్న భోజన పథకం కార్మికులు ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్నారని తెలిపారు.

విద్యార్థులకు వంట చేస్తూ ఎన్నో ఏండ్లుగా సేవలందిస్తున్నారని గుర్తు చేశారు. పీరికి తగిన వేతనం లేదని తెలిపారు. రోజురోజుకు ధరలు పెరుగుతున్నాయని చెప్పారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా వేతనాల పెంచటం లేదని వాపోయారు. విద్యార్థులకిచ్చే మెనూ చార్జీలు పెంచడం లేదని పేర్కొన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానంలో భాగంగా నెలకు రూ.10వేల వేతన హామీని ప్రభుత్వంఎందుకు అమలు చేయటం లేదని ప్రశ్నించారు. ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్న కార్మికులు అదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని తెలిపారు. చాలీచాలని గౌరవ వేతనాలతో కుటుంబాలను పోషించుకుంటూ, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్న కార్మికుల పట్ల ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకొని వేతన పెంపు, ఇతర సమస్యల పరిష్కారం కోసం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. కేంద్రీకృత పంటశాలల నిర్ణయం పల్ల ఇప్పటికే ఈ పనిపై ఆధారపడి జీవిస్తున్న వేలాది మంది కార్మికుల ఉపాధికి ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులే వంటలు తయారుచేసే విధానాన్ని కొనసాగిస్తూ, కార్మికుల ఉపాధికి భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఈ నెల 26న హైదరాబాద్ మహాధర్నా నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వై. స్వప్న, రాష్ట్ర కోశాధికారి సిహెచ్, బాలలక్ష్మి, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ. సునీతలు పాల్గొన్నారు.

లేబర్ బోర్డు ఆరోపణలపై విజిలెన్స్‌తో విచారణ

రిపోర్టు అందిన తర్వాత చర్యలు

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును ప్రక్షాళన చేస్తాం :మంత్రి వివేక్ వెంకటస్వామి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

లేబర్ బోర్డుపై వస్తున్న ఆరోపణలపై విజిలెన్స్ విచారణకు ఆదేశించామని కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులో క్లెయిమ్‌ల పరిష్కార ప్రక్రియను ప్రక్షాళన చేయడంతో పాటు, ఏళ్ల తరబడి ఒకే చోట తిష్టవేసిన అధికారులను త్వరలోనే బదిలీ చేస్తామని ఆయన తెలిపారు. కార్మికుల సంక్షేమానికి సంబంధించిన ప్రతి రూపాయీ సక్రమంగా వినియోగమయ్యేలా పటిష్టమైన వ్యవస్థను రూపొందిస్తామ న్నారు. గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ... లేబర్ బోర్డుపై 2018 నుంచి జరిగిన చెల్లింపులపై సమగ్రంగా విచారణ జరిపి నివేదిక వచ్చిన తర్వాత బాధ్యులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. లేబర్ బోర్డు చెల్లింపులపై గతంలోనే కేంద్ర ప్రభుత్వం లేఖ రాసిందని..అయితే, ఆ సమయంలో అధికా రంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం స్పందిం చలేదని విమర్శించారు. విచారణ పూర్తయ్యాక వాస్తవాలు బయటకు వస్తాయని చెప్పారు. తెలంగాణ బిల్డింగ్ వర్కర్స్ లేబర్ బోర్డులో ఫేక్ సర్టిఫికెట్ల వ్యవహారంపై విజిలెన్స్ దర్యాప్తు చేపట్టామని ఇప్పటికే ఇద్దరు అధికారులను సస్పెండ్ చేశామని చెప్పారు. నకిలీ డెత్ సర్టిఫికెట్లు సమర్పించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రెండు నెలల్లో దర్యాప్తు పూర్తి చేసి రిపోర్టులు అందించాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. లేబర్ కమిషనర్లు బాధ్యతాయుతం గా పనిచేయాలని సూచించారు. మరోవైపు సింగరేణి అంశంపై బీఆర్ఎస్ పర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేస్తున్న వ్యాఖ్యల్లో నిజం లేదన్నారు. అయినప్పుడూ సరైన సమాచారం లేకుండానే పైపైన మాట్లాడుతారని విమర్శించారు. గతంలో సింగరేణి ఆదాయం ఎంతుంది? ప్రస్తుతం ఎంతొస్తుంది? అనే అంశంపై చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ పాలనలో సింగరేణి ఉద్యోగుల సంఖ్య లక్ష నుంచి 38 వేలకు తగ్గిందని చెప్పారు. గత ప్రభుత్వం ఒక్క బొగ్గు గనిని కూడా తీసుకురాలేకపోయిం దని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డిని ఒప్పించి వేలంలో పాల్గొని బొగ్గు గనులు దక్కించుకున్నామని, తాడిచెర్ల మైన్ కూడా తమ కృషితోనే సాధ్యమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే సింగరేణి ఆదాయం పెరిగిందని హరీశ్ రావు కూడా అంగీకరించా రని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పాలనలో రూ.8 లక్షల కోట్లు ఖర్చు చేసినట్లు చెబుతున్నప్పటికీ, ఆ డబ్బు ఎక్కడికి వెళ్లిందో అర్థం కాని పరిస్థితి ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఖర్చులు, ప్రస్తుత పరిస్థితులపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

సర్‌పై సుప్రీం నోటీసులు

ఇండియా బ్లాక్ నేతల పిటిషన్‌పై విచారణ

ఈసీఐ, సీఈసీ సహా కమిషనర్లకు తాఖీదు

ఓటర్ల తొలగింపుపై స్వతంత్ర ఆడిట్ కోరిన పిటిషనర్లు

కోర్టు రిజిస్ట్రీలోకి ప్రవేశించడంపై విపక్ష నేతలకు నోటీసులు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయాలు, ఓటర్ల పేర్ల తొలగింపులో పాటించిన అసంబద్ధ విధానాలపై సవాల్ చేస్తూ ఇండియా బ్లాక్ నేతలు దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. భారత ఎన్నికల సంఘం (ఈసీఐ), ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషీలకు నోటీసులిచ్చింది. గురువారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం 46 పిటిషన్లను కలిపి విచారించింది. ఇండియా బ్లాక్ దాఖలు చేసిన పిటిషన్‌లోని అంశాలపై సమాధానం ఇవ్వాలని ప్రతివాదులను ఆదేశించింది. అయితే పిటిషన్ దాఖలు చేసిన వారిలో ఒకరి ప్రవర్తనపై తదుపరి విచారణ సందర్భంగా ప్రశ్నిస్తామని ప్రధాన న్యాయమూర్తి మౌఖికంగా వ్యాఖ్యానించారు.

ఓటర్ల పేర్ల తొలగింపుపై అందోళన

ఓటర్ల జాబితాల సవరణ ప్రక్రియలో పారదర్శకత పాటించడం లేదని, అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించే ప్రమాదం ఉందని పిటిషనర్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల సంఘం నిర్ణయాలు చట్టబద్ధంగా, రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా తీసుకున్నవేనా అనే అంశంపై న్యాయ సమీక్ష జరగాలని కోరారు. సర్ ప్రక్రియకు సంబంధించిన పూర్తి రికార్డులను కోర్టు ముందుంచాలని విజ్ఞప్తి చేశారు. 2025 జూన్ 24న సర్ ప్రారంభానికి సంబంధించి ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయానికి సంబంధించిన పూర్తి ఫైళ్లను సమర్పించాలని పిటిషన్‌లో కోరారు. ఎన్నికల సంఘం నిర్ణయాలు రాజ్యాంగంలోని 324వ అధికరణ, 2023 నాటి ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల చట్టంలోని 18వ సెక్షన్, గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులకు అనుగుణంగా ఉన్నాయా లేదా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.

ఓటర్ల తొలగింపుపై స్వతంత్ర ఆడిట్

ఓటర్ల జాబితాల నుంచి తొలగించిన పేర్లపై స్వతంత్రంగా ఆడిట్ నిర్వహించాలని పిటిషనర్లు కోరారు. ఇందుకోసం సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. బూత్‌ల వారీగా తొలగించిన ఓటర్ల పేర్లు, వారి పేర్లను తొలగించడానికి గల కారణాలను బహిర్గతం చేయాలని విజ్ఞప్తి చేశారు. పయస్సు, లింగం ఆధారంగా తొలగింపుల విపరాలను కూడా వెల్లడించాలని కోరారు. ఎలాంటి ముందస్తు నోటీసు ఇవ్వకుండా, తమ వాదన వినిపించుకునే అవకాశం కల్పించకుండా ఏ ఓటరు పేరునూ తొలగించకుండా ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్లు అభ్యర్థించారు. అర్హులైన ఓటర్ల పేర్లు పొరపాటున తొలగిస్తే తిరిగి చేర్చేందుకు సమర్థవంతమైన విధానం ఉండాలని పేర్కొన్నారు. అన్‌లైన్ ఫారం-6, ఓటర్ల సమోదు నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చూడాలని కోరారు. కేసు విచారణ పూర్తయ్యే వరకు దేశవ్యాప్తంగా సర్ ప్రక్రియను నిలిపివేయాలని కూడా పిటిషన్‌లో విజ్ఞప్తి చేశారు.

ఎన్నికల సంఘం నిర్ణయాలు పారదర్శకంగా ఉండాలి : ఇండియా బ్లాక్

ఎన్నికల సంఘం తీసుకునే నిర్ణయాలు పారదర్శకంగా ఉండాలని, చట్టప్రకారం సమష్టి నిర్ణయ ప్రక్రియను అనుసరించాలని ఇండియా బ్లాక్ నేతలు కోరుతున్నారు. ఈ నేపథ్యంలో సర్ ప్రక్రియను నిలిపివేయడంతోపాటు, ఓటర్ల పేర్ల తొలగింపుపై సమగ్ర పరిశీలన జరపాలని కోర్టును ఆశ్రయించారు. సీతఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా డిమాండ్‌తో ఈనెల 12న రాహుల్ గాంధీ, ఇతర ప్రతిపక్ష నేతలు సుప్రీంకోర్టు వైపు నిరసన ప్రదర్శనగా వెళ్లిన అనంతరం ఈ పిటిషన్ దాఖలైంది. తొలుత రాహుల్ గాంధీ స్వయంగా పిటిషన్ సమర్పించాలని భావించినప్పటికీ, సుప్రీంకోర్టు రిజిస్ట్రీ మూసివేసే సమయం సమీపించడంతో న్యాయవాదుల ద్వారా దాఖలు చేశారు.

ఓవైసీ పిటిషన్‌పైనా నోటీసులు

ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ, కాంగ్రెస్ నేత దిగ్విజయ్ సింగ్ దాఖలు చేసిన వేర్వేరు పిటిషన్లపైనా సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. సర్‌కు సంబంధించిన నిర్ణయాలపై ఎన్నికల సంఘం అంతర్గత ఫైల్ నోటింగులు, రికార్డులను తదుపరి విచారణకు ముందే సమర్పించాలని ఓవైసీ తరపు న్యాయవాది కోరారు. పిటిషన్‌లో చేసిన అభ్యర్థనలన్నింటిపైనా నోటీసులు జారీ చేస్తున్నట్లు ధర్మాసనం తెలిపింది.

ఢిల్లీ పోలీస్ కమిషనర్ క్షమాపణ

రాజధానిలో రవాణా, ప్రజా రాకపోకలపై అంక్షలకు సంబంధించి సుప్రీంకోర్టు ఈనెల 9, 11 తేదీల్లో జారీ చేసిన మధ్యంతర ఆదేశాలను పాటించలేదని ఆరోపిస్తూ ఢిల్లీ అధికారులపై దాఖలైన ధిక్కార పిటిషన్లపై విచారణ జరిగింది. ధర్మాసనం ముందు దాఖలు చేసిన రెండు అఫిడవిట్లలో, ఢిల్లీ పోలీస్ కమిషనర్ అసురాగ్ కుమార్ కోర్టు ఆదేశాలను పాటించడంలో ఏదైనా లోపం జరిగినట్ట భావించినట్లయితే ఆయన దానికి 'షరతులు లేని, సంపూర్ణ క్షమాపణ'' చెప్పాలి అని సుప్రీం తెలిపింది. అయితే, కోర్టు ఆదేశాలను 'ఉద్దేశపూర్వకంగా లేదా కావాలని పాటించకపోవడం మాత్రం జరగలేదని ఢిల్లీ సీపీ స్పష్టం చేశారు. ధిక్కార నోటీసును రద్దు చేయాలని కోరారు. ధిక్కార నోటీసులకు ప్రతిస్పందనల్లో క్షమాపణను చేర్చామని సొలిసిటర్ జనరల్ (ఎస్‌జి) తుషార్ మెహతా స్పష్టం చేశారు. ప్రభుత్వం వాస్తవాల ఆధారంగా తన చర్యలను సమర్థించుకుంటోందని ఆయన నొక్కి చెప్పారు. 'మీడియా ఏమి చేస్తుందనేది అప్రస్తుతం. మేము మీడియా కోసం విచారణలు జరపడం లేదు' అని సీజేఐ సూర్య కాంత్ వ్యాఖ్యానించగా, సొలిసిటర్ జనరల్ సమర్పణను బట్టి చూస్తే, ఆ క్షమాపణ షరతులతో కూడి ఉన్నట్లు కనిపిస్తోందని జస్టిస్ బాగ్చి వ్యాఖ్యానించారు.

మహిళా జర్నలిస్టుల హక్కులు, భద్రతపై విచారణ

నిరసన ప్రదర్శనలను కవర్ చేస్తున్న మహిళా జర్నలిస్టుల హక్కులు, భద్రతపైనా విచారణ జరిగింది. నెట్‌వర్క్ ఆఫ్ విమెన్ ఇన్ మీడియా,ఇండియా (ఎన్‌డబ్ల్యుఎంఐ), ఢిల్లీ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (డీయూజే), ఫ్రీ స్పీచ్ కలెక్టివ్ దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ జరిగింది. మహిళా జర్నలిస్టులు తమ పని హక్కును వినియోగించుకుంటున్న సమయంలో నిరసన ప్రదేశాలలో వేధింపులను ఎదుర్కొంటున్నారని సీనియర్ న్యాయవాది ఇందిరా జైసింగ్ వాదించారు. ప్రత్యేక విచారణ కమిటీని ఏర్పాటు చేసేందుకు ధర్మాసనం సూత్రప్రాయంగా అంగీకరించింది. ఈ కమిటీలో మాజీ మహిళా న్యాయమూర్తులు, ఐపీఎస్ అధికారులు, సామాజిక కార్యకర్తలు ఉండాలని, వారు 'ప్రధానంగా లేదా ప్రత్యేకంగా మహిళలతోనే' కూడి ఉండాలని సీజేఐ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. బాధితులైన జర్నలిస్టుల విపరాలు, సూచించిన కమిటీ పేర్లను సీల్డ్ కవర్లలో సమర్పించాలని ఆదేశించారు. డీయూజే తరపున సీనియర్ న్యాయవాది సియా సింగ్ వాదిస్తూ జర్నలిస్టుల నుంచి స్వాధీనం చేసుకున్న ఎలక్ట్రానిక్ పరికరాలను తిరిగి ఇవ్వాలని తక్షణ ఆదేశాలు జారీ చేయాలని కోరారు. పోలీసులు ఎలాంటి పరికరాలనూ స్వాధీనం చేసుకోలేదని ఎస్‌జి మెహతా కోర్టుకు తెలిపారు. ఈ పిటిషన్‌పై కోర్టు నోటీసు జారీ చేసింది. జర్నలిస్టులు ఆర్టికల్ 19(1)(ఎ) కింద భావప్రకటనా స్వేచ్ఛ, ఆర్టికల్ 19(1)(జి) కింద వృత్తిని కొనసాగించే హక్కు అనే రెండు హక్కులను ఏకకాలంలో వినియోగించుకుంటారని సీజేఐ సూర్యకాంత్ పేర్కొన్నారు. గుర్తింపు పొందిన రిపోర్టర్లు, ఫ్రీలాన్సర్లు, స్వతంత్ర జర్నలిస్టులు, కంటెంట్ సృష్టికర్తలకు పర్తించే విభిన్న స్థాయిల రక్షణను కోర్టు పరిశీలిస్తుందని జస్టిస్ బాగ్చి తెలిపారు.

జంతర్ మంతర్ డీ-నోటిపైపై ధర్నానవం నోటీసులు

జంతర్ మంతర్‌ను నిర్దిశిత నిరసన ప్రదేశం జాబితా నుంచి తొలగిస్తూ ఢిల్లీ పోలీస్ కమిషనర్ ఇటీవల ఈనెల 11న జారీ చేసిన ఉత్తర్వును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై ధర్నానసం నోటీసు జారీ చేసింది. కోర్టు ఆదేశం మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రం పేర్కొంటుందా? అని ప్రశ్నించింది. అయితే, మౌఖిక పరిశీలనలకు చాలా కాలం ముందే కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన కమిటీ సిఫార్సుల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నారని ఎస్‌జి తుషార్ మెహతా స్పష్టం చేశారు. పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది ముక్తా గుప్తా వాదనలు వినిపిస్తూ నిరసన ప్రదేశాలను పరిపాలనా కేంద్రాలకు దూరంగా మార్చడం అనేది ఆర్టికల్ 19(1)(బి) కింద శాంతియుత సమావేశం ప్రధాన ఉద్దేశాన్ని దెబ్బతీస్తుందని వాదించారు. 'న్యూఢిల్లీ కొద్దిమంది ఎంపిక్షిన వారి కోసం ఉద్దేశించినది కాదు అని ఆమె వాదించారు. తక్షణ స్టే ఆర్డర్ జారీకి నిరాకరిస్తూనే, ఈ తరలింపు వెనుక ఉన్న కారణాలు, దాని సమర్థతపై కేంద్రం, ఢిల్లీ పోలీసుల నుంచి ధర్నానసం వివరణ కోరింది. ఈ నెల 12న పిటిషన్ దాఖలుకు సుప్రీంకోర్టుకు పాదయాత్ర చేయడం, కోర్టు రిజిస్ట్రీలోకి ప్రవేశించడంపై అందోళన వ్యక్తం చేస్తూ దాఖలైన పిటిషన్‌పై కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ, ఇతర ఇండియా బ్లాక్ నాయకులకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది.

సర్ ప్రక్రియను రద్దు చేయాలి

26-28 తేదీల్లో దేశవ్యాప్త నిరసనలు

27న ఢిల్లీలో వేలాది మందితో మానవహారం: సీపీఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియను రద్దు చేయాలని, కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ 26, 27, 28 తేదీల్లో దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సీపీఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ ప్రకటించారు.

అక్టోబరు 27న ఢిల్లీలో వేలాది మందితో మానవహారం నిర్వహించనున్నట్లు తెలిపారు. గురువారం నాడిక్కడ ఏపి భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. అక్టోబరు 2 నుంచి ఢిల్లీలో ప్రజాస్వా మ్య నిరసనలను అణచివేసేందుకు కేంద్ర ప్రభుత్వం పోలీసు బలగాలను పెద్ద ఎత్తున మోహరించిందని విమర్శించారు. సగరమంతటా బారికేడ్లు ఏర్పాటు చేసి, ఎక్కడ చూసినా పండల సంఖ్యలో పోలీసులను మోహరిస్తున్నారని తెలిపారు. వేలాది మంది పోలీసులను రోజుల తరబడి వినియోగించి ఉద్యమాన్ని అణచివేయాలని చూస్తున్నా, ప్రతిపక్ష పార్టీలు, విద్యార్థి, యువజన సంఘాలు, పౌర సమాజ సంస్థలు వెనక్కి తగ్గడం లేదన్నారు.

కరూర్ వైశ్యా బ్యాంక్

బంగారునగల వేలం ప్రకటన

మా బ్యాంకు శాఖలయందు ఈ దిగువ తదుపరించిన వ్యక్తులు వారి తాలూకు బంగారు నగలు తాకట్టు పెట్టి ఋణము పొందియున్నారు. లోన్ దరఖాస్తులో సూచించిన చిరునామాకు నోటీసులు పంపించినా ఋణము తిరిగి చెల్లించనందువల్ల ఆభరణములను క్రింద కనబరిచిన ప్రాంచ అవరణములో తేది:27.10.2026, మ.3.00 గంలకు వేలం చేయబడును

చందానగర్ బ్రాంచ్: D.No: 4-84, మొదటి అంతస్తు, స్టాగత్ హైటల్ ఎదురుగా చందానగర్, పేటిరంగంపల్లి మండలం, రంగారెడ్డి జల్లా, హైదరాబాద్ - 500050. ఫోన్: 8008998847

క్ర.సం.	ఖాతాదారుని పేరు మరియు చిరునామా	బంగారం గ్రాములలో	లజబ్దుకు ఫలి	ధరావత్తు
1.	నారాయణ శెట్టె కామరాజు, H.No.5-86, 1వ అంతస్తు, చిన్నారెడ్డి హాస్పిటల్ పీఛ, చందానగర్, హైదరాబాద్-500050	స్థూల 37.1	రూ. 450000/-	రూ. 45000/-

ముఖ్యమైన విషయ నిబంధనలు: 1) పైన తెలిపిన ఋణగ్రహీతకు జారీ నోటీసులు అని ఏవారమ చేశామనుకా తగిగి ఉన్నతో ఏవరే ఇంకనీ నోటీసగా భావించరాదు. 2). ఒక వేళ ఋణగ్రహీత మరణించితే వారి వారసులకు కూడా ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. 3). ధరావత్తును బ్యాంను వారు వేలం తేది మ.3.00 గంలు వరకు మీత్రమే స్వీకరించడమను. 4). విజయవంతమైన పాటదారుడు వేలం తేది 27.10.2026 మ.04.00 గంలలోధరావత్తు మరియే మిగిలిన మొత్తమును చెల్లించి, నగలను పొంత బాద్యత తనించి వారి వారసులకు కూడా ఇవ్వబడును. 5). ఏవిధమైన ముందస్తు ప్రకటన లేకుండా వేలమును పాక్షికముగాను, మొత్తంగాను రద్దు చేయుటకు అధికారము బ్యాంకుకు కలదు. 7). పాటదారుడు సరైన గుర్తింపు కార్డు మరియు చిరునామా రుజువులు ప్రధమంగా బ్రాంచులో చూపుట తప్పనిసరి. 8). ఇతర ముఖ్య విషయ నిబంధనల కొరకు బ్రాంచ కందు సంప్రదించగలరు. 9). ఆభరణాల అమ్మకంపై GST వర్తించును.

తేది: 16.10.2026, స్థలం: హైదరాబాద్ Sd/- బ్రాంచి మేనేజర్

ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్

కొత్త నం.35, పాత నం.115 & 116, 2వ అంతస్తు, గోపతి నారాయణస్వామి రోడ్, టి-నగర్, చెన్నై, తమిళనాడు-600017.

అనుబంధం-4-ఎ (స్థిరాస్తి అమ్మకం కొరకు రూల్ 8(6)కు నియమాలను చూడండి)

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (వర్తన మార్క్) యొక్క రూల్ 8(6)కు నియమాలతో చదువబడే, ది సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సరర్వసాధారణ మరియు ప్రత్యేకించి ఋణగ్రహీతలు/ సహ-ఋణగ్రహీతలు మరియు హామీదారులకు ప్రతులు ఇవ్వబడేయనగా, దిగువ వివరించిన స్థిరాస్తులు సెక్యూర్డ్ క్రెడిటరు తాకట్టుపెట్టబడినవి, చేతుల్లో ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధికృత అధికారిచే **07.11.2025** న ఫౌతికంగా స్వాధీనపరచుకోబడినది. దిగువ ఋణగ్రహీత, & సహ-ఋణగ్రహీతల నుండి సెక్యూర్డ్ క్రెడిటరకు బకాయిగా తదుపరి వడ్డీ, ఖర్చులకు వ్యయాలు మొదలైనవాటితోపాటు **15.09.2026** నాటికిగల మొత్తాలు **రూ.6,55,43,905** పైసలు (రూపాయలు ఆరు కోట్ల యాభై ఐదు లక్షల నలభై మూడు వేల తొమ్మిది వంద ఐదు మాత్రమే)**/-**లకు సికపరిచేయుట కొరకు **01.11.2026** న, "పని పద్ధతి ఎలాగ ఉన్నది, అది అద్దర అలాగే ఉంటుంది మరియు నో రీకోర్స్ ప్రాతిపదికన" సెక్యూర్డ్ ఆస్తిని విక్రయించనలుతుంది. వివరాలకొరకు రిజర్వు ధర మరియు ధరావత్తు వంటి దిగువ చెల్లించవలసిన బ్యాంకు ఇండు దిగువ పేర్కొనబడ్డ కొడ్డు ధర & ధరావత్తు (ఇఎండి) నిర్వహించింది. దానిని "**ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్**" దాని ఖాతా నం. **007358461108**2, ఐఎఫ్‌ఎస్‌ఇ; **INDB0000007**, మరియు ఖాతా రిమినాకా నం.3, వితేజ్ రోడ్, నుగంబాక్కం, చెన్నై-600034" పేరున బిఎంఏపిస్/ ఆరిటీబిఎస్/ఎన్‌ఈఎఫ్‌టి ద్వారా ఋణగ్రహీత చేతిపాటదేయబడును.

రిండరు పత్రం ధాఖలుచేయుటకు ముందు, గెలుపొందిన బిడ్డరులారాలు బిడ్‌తోపాటు అమ్మకపు ధరలో 25% (డెబ్భైరిని ధరావత్తులో 10% తగ్గించి) ని డిపాజిటేయవలెను. కొనుగోలుదారు ఇ-వేలం తేదిన లేదా మరుసటి పనిదినమున అంతపు కాపుండా (అమ్మకంచేయబడ్డ అమ్మకం పై మించా 15%ని చెల్లించవలసిన ఆవసరం ఉంది. అమ్మకపు ధరలో మించా 75% మొత్తాను సర్వసీ యాక్ట్ ప్రకారం రుంటిపైడ్‌గా అమ్మకపు రోజు తేదినుండి 15 రోజుల్లోగా డిపాజిటేయవలసి ఉంటుంది.

రుణగ్రహీత & సహ-రుణగ్రహీతలు పేరుతో చిరునామాతో	**రుణగ్రహీత:** 1. మెసర్స్ బిలీవర్స్ పిల్లాలకోస్ & సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రతినిధియైన దీని డైరెక్టర్: శ్రీ వీయమ్ కొల్లు, ప్లాట్ నం.210, రెండవ అంతస్తు, వేవర్-2, 91, తుమన ఆవర్స్, ఎస్.ఏ.రోడ్, సిరింద్రాబాద్, మినెర్వ ఆర్ట్ సెంటర్ పైన, హైదరాబాద్, తెలంగాణ-500001. **సహ-రుణగ్రహీతలు:** 2. శ్రీ వియమ్ కొల్లు, తండ్రి శ్రీ కోల్లు రామారావు, ప్లాట్ నం.1003, ఫ్లాట్-ఎ, అల్కాపురి అపార్స్, లోయర్ ట్యాంక్‌బండ్ రోడ్, గాంధీనగర్, సిరింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500047. 3. శ్రీ జేమ్స్ జాన్సన్ తండ్రి నుందర రావు, 18-67, సోపాల్ నగర్, మల్కాజ్‌గిరి, కె.వి.రంగారెడ్డి జల్లా, తెలంగాణ-500047. 4. శ్రీ మనోజ్ యాదవ్, తండ్రి లి. ఆశోక్ యాదవ్, ప్లాట్ నం.35, విన్ల తోక్ష హనుమాన్ నగర్ కాలనీ, న్యూ బోయిన్‌పల్లి, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ-600011.
రుణ ఖాతా నంబరు	AHA01115N
రిజర్వు ధర	రూ.7,27,19,000/- (రూపాయలు ఏడు కోట్ల ఇరువై ఏడు లక్షల పంతొమ్మిది వేలు మాత్రమే)
ధరావత్తు (ఇఎండి)	రూ.72,71,900/- (రూపాయలు డెబ్భై రెండు లక్షల డెబ్భై ఒక వేల తొమ్మిది వందలు మాత్రమే)
ఇ-వేలం తేదీ& సమయం	03.11.2026 న ఉ11:00గం.ల నుండి మ 12:00గం.ల మధ్య
ప్రదవత్తుపొడిగింపు బిడ్డు సమర్పించుటకు చివరి తేది	02.11.2026 న సా4:00గం.ల వరకు
బిడ్డు దిపాయించుటకు మొత్తాలు	రూ.50,000/- (యాభై వేలు మాత్రమే)
ఆస్తి పరిశీలన తేదీ& సమయం	ముందస్తు అనుమతితో
ఇ-వేలం వెబ్‌సైట్ చిరునామా	https://www.bankeauctions.com
సంప్రదింపంకి	శ్రీమతి వింధు మోని-7550285926 (అధీకృత అధికారి), శ్రీ సతీష్ అబ్బది-మొబైల్ నం. (బ్యాంక్ అధికారి)
స్థిరాస్తి / సెక్యూర్డ్ అసెట్ చివరణ:	ప్లాట్ బలాన్,